



సాయి నిఖిల్ యాదవ్ యువకులకు ఆదర్శం

వనపర్తి : యువ భారత వాయుసేన అధికారి సాయి నిఖిల్ యాదవ్ ఎందరో యువకులకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. వనపర్తి పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ అయిన చంద్రకళ, కృష్ణ దంపతులకు పుట్టిన సాయి నిఖిల్ యాదవ్ భారత వాయు సేనలో ఎయిర్ ఫోర్స్ ఫ్లయింగ్ ఆఫీసర్ గా పాసింగ్ అవుట్ కావడం జిల్లాకు ఎంతో గర్వకారణం అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అభినందించారు. శనివారం సాయంత్రం సాయి నిఖిల్ యాదవ్ తన తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సాయి నిఖిల్ తో పాటు వారి తల్లిదండ్రులకు శాలువా తో సత్కరించారు. సాయి నిఖిల్ యాదవ్ కు మెమెంటో ను బహూకరించారు. . భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సాయి నిఖిల్ తల్లి చంద్రకళ, తండ్రి కృష్ణ ఉన్నారు.

రోగ నివారణ ...నేరేడు

- నేరేడు లో పోషకాలు పుష్కలం
- ఔషధ గుణాలతో ఆరోగ్య ప్రయోజనాలు
- నేరేడు పండు సాగులో రైతులకు లక్షల్లో ఆదాయం





ప్రకృతిలో సహజంగా లభించే పళ్ళు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనాలు కలిగిస్తాయి. సీజనల్ వారిగా వచ్చే పళ్ళు ప్రతి ఒక్కరు తినాలి. ఆరోగ్యకరమైన, ఎన్నో పోషకాలు కలిగిన పండు నేరేడు... రక రకాల పోషకాలతో నిండిన పండు.... ఔషధ ఔషధ గుణాలు పుష్కలం.. మనిషి ఆరోగ్యానికి మందు... సీజనల్ పండ్లు తినాలి రోగ నిరోధక శక్తి పెంచుకోవాలని డాక్టర్ల సూచనలు. జూన్ జూలై నెలలో వీరి వీరి గ లభించే నేరేడు పళ్ళ పై ప్రత్యేక కథనం.

సన్‌డే స్పెషల్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

శీతాకాలంలో సీతాఫలాలు వేసవి కాలంలో రేగి, ఈత, మామిడి పళ్ళు , వర్షాకాలం ప్రారంభంలో లభించే నేరేడు పళ్ళు అనేక ఔషధ గుణాలు కలిగి ఉంటాయని పలువురు అభిప్రాయం. ఈ నేరేడు పల్లెల్లో యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, ఫాస్పరస్ ఫ్లేవనాయిడ్ల యొక్క గొప్ప మూలం. ఇందులో సోడియం, థయామిన్, రైబోఫ్లావిన్ , కెరోటిన్, ఫైబర్, నియాసిన్, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్ మరియు కొవ్వు వంటి ఇతర పోషకాలు కూడా ఉంటాయి. ఇది పురాతన కాలం నుంచి ఆయుర్వేద చికిత్సలు మందులలో ఉపయోగించే పండు. మనకు నేరేడు పండ్లు రెండు రకాలుగా లభిస్తాయి. ఒకటి తెల్లటి మాంసం రకం, మరొకటి పర్పుల్ ఫ్లెష్ కలది. గుండె సమస్యలు, మధుమేహం, చర్మ సమస్యలు, అంటువ్యాధులు, ఉబ్బసం, కడుపునొప్పి, తదితర సమస్యలకు నేరేడు పండ్లు అద్భుత ఔషదం పనిచేస్తుంది.

నేరేడు పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు :

నేరేడు పండ్లను నేరుగా తీసుకోవచ్చు, రసంగా కూడా తయారు చేసుకోవచ్చు, లేదా పొడి రూపంలో కూడా ఉపయోగించుకుంటారు. సలాడ్లు, స్మూతీస్ వంటి అనేక ఆరోగ్యకరమైన వంటకాల్లో ఉపయోగిస్తారు.. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. నేరేడు పండ్లు చాలా పోషకమైన వేసవి పండు. ఇది అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది.. ఈ పండును సాధారణంగా ఇండియన్ బ్లాక్ బెర్రీ జావా ప్లం లేదా బ్లాక్ ప్లం అని కూడా పిలుస్తారు. తెల్ల మాంసం జామున్ లో పెక్టిన్ ఎక్కువ మొత్తంలో ఉంటుంది మరియు పర్పుల్ ఫ్రెష్ రకం తక్కువ మొత్తాన్ని కలిగి ఉంటుంది. పెక్టిన్ అనేది జెల్లీలు మరియు జామ్‌లను తయారు చేసేటప్పుడు గట్టిపడే ఏజెంట్ గా పని చేసే పదార్థం ఉపయోగిస్తారు. అనేక ఆరోగ్య పరిస్థితులకు చికిత్స చేయడానికి ఆయుర్వేదంలో నేరేడు పండ్ల హిమోగ్లోబిన్ పనిచేస్తాదని డాక్టర్ల అభిప్రాయం వ్యక్తం చేశారు. జామున్ లో విటమిన్ సి మరియు ఐరన్ పుష్కలంగా ఉన్నందున ఇది హిమోగ్లోబిన్ కౌంట్‌ను పెంచడానికి సహాయపడుతుంది. జామున్ లో ఉండే ఐరన్ కంటెంట్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఋతుచక్రం సమయంలో మహిళలు రక్త నష్టాన్ని ఎదుర్కొంటారు. అందువల్ల ఇనుము కంటెంట్ అటువంటి పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల కామెర్లు మరియు రక్తహీనతతో బాధపడే వారికి ఇది చాలా మంచిది. నేరేడు పళ్ళు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. నేరేడు పండ్లలో జీర్ణక్రియ గుణాలు ఉన్నాయి. ఇవి కడుపు సమస్యలకు సహాయపడతాయి. ఈ పండ్లలో విటమిన్ ఏ విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇది ఒకరి శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. జీర్ణ రుగ్మతలకు చికిత్స చేస్తుంది. ఇది గ్యాస్ ఏర్పడటాన్ని తగ్గించే లక్షణాలతో వస్తుంది. తద్వారా ఉబ్బరం, అపాన వాయువు మరియు మలబద్ధకంతో సహాయపడుతుంది. కడుపులో అదనపు ఆసిడ్ ఏర్పడకుండా నిరోధించే యాంటాసిడ్ గుణాలు కూడా నేరేడు పళ్ళలో ఉన్నాయి. అందువల్ల ఇది జీర్ణ క్రియ సమస్యలు, పొట్టలో పుండ్లు, అల్సర్ సమస్యలకు చికిత్స చేయడంలోప్రసిద్ధ నేరేడు పండు అన్ని రకాల శ్వాసకోశ సమస్యలకు చికిత్స చేయడానికి సాంప్రదాయ ఔషధంగా పరిగణించబడుతుంది. ఇది ఆస్తమా, జలుబు, ఫ్లూ వంటి సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడే అనేక శక్తివంతమైన యాంటీబయోటిక్స్ యాంటీ ఇన్‌ఫ్లమెంటరీ లక్షణాలను కలిగి ఉన్నట్లు ఉంటుంది. దీని వల్ల ముక్కు మరియు ఛాతిలో ఏర్పడిన క్యాటరాను వదులుతుందని అందువల్ల శ్వాసను సులభతరం చేస్తుంది. ఆస్తమా, బ్రౌన్ కైటీస్ సమస్యలకు కూడా ఈ పండు అద్భుతంగా ఉపయోగపడుతుంది.నేరేడు పళ్ళు నోటి శుభ్రత కోసం కూడా ఉపయోగిస్తారు. దంతాలు మరియు చిగుళ్ళను బలోపేతం చేయడంలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది .యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మరియు విటమిన్ కె ఉనికి చిగుళ్లలో రక్తస్రావం జరగకుండా చేస్తుంది. అనేక ఇతర పోషకాలలో విటమిన్ ఎ,సి కాల్షియం, ఫోలిక్ యాసిడ్ మరియు ఫైటోస్టెరాల్స్ నోటి లోపల ఆరోగ్యకరమైన కణజాలను నిర్వహించడంలో సహాయ పడతాయి. నేరేడు పళ్ళు పండు యొక్క ఆకులను ఎండ బెట్టి, పొడి చేసి, ఆపై దంతాల పొడి రూపంలో చిగుళ్ళు మరియు దంతాలు బలపడతాయి. సూక్ష్మ క్రిము లతో పోరాడటానికి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడానికి నేరేడు పండ్లు పురాతన నివారణగా ఉపయోగించబడింది. పండ్ల సారంలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు జెర్మ్ మరియు బ్యాక్టీరియాను వదిలించుకోవడమే కాకుండా గాయాలను నయం చేయడానికి పనిచేస్తాయి. నేరేడు పళ్ళు లోని బయో యాక్టివ్ లక్షణాలు అలసట రాకుండా సాయం చేస్తుందని పలువురు డాక్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

నేరేడు సాగు లక్షల్లో ఆదాయం

గత పది సంవత్సరాల వెనకకు వెళితే నేరేడు చెట్లు పొలం గట్లపై అటవీ ప్రాంతాలలో పట్టణాలలో ఇండ్ల మధ్య పెంచుకొని వారు. కానీ నేడు నేరేడుపల్ల ప్రయోజనం ప్రజలలో విస్తృతంగా ప్రచారం కావడంతో వ్యాపార పంటగా మారిపోయింది. రైతులు వ్యాపారవేతలు నేరేడు చెట్ల సాగు చేస్తున్నారు. ఏడాదికి ఒక్కసారి పంట ఇచ్చే ఈ చెట్లు లక్షల ఆదాయం రైతులకు చేకూరుస్తుంది. మార్కెట్లో కిలో 120 రూపాయల నుండి 150 వరకు అమ్ముతున్నారు. అయినా నేరేడు పండ్ల కొరత మార్కెట్లో ఉంది. విస్తృతంగా ప్రభుత్వం నేరేడుచర్ల యొక్క ప్రయోజనాలను తెలుపుతూ రైతుల్లో చైతన్యం తీసుకురావాలని చెట్ల పండ్ల సాగు విస్తృతంగా చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కొరటాలగారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : సీపీఐ(ఎం)

మహబూబ్ నగర్ : సైదాంతిక నిబంధత గల కొరటాల సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని సీపీఐ(ఎం) పార్టీ నాయకులు అన్నారు. కొరటాల సత్యనారాయణ గారి 17 వర్ధంతి సభ ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్ల్ గోపాల్, ,ఆర్‌రామ్ రెడ్డి మాట్లాడుతూ కొరటాల సత్యనారాయణగారు సిపిఎం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శిగా పోలిట్ బ్యూరో మెంబర్‌గాను రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు విశేష సేవలు అందించారని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ను విస్తరించడంలో, కార్యకర్తలను తయారు చేయడంలో అమోఘమైన కృషి చేశారని తెలిపారు. అతివాద మితవాద శక్తులకు వ్యతిరేకంగా సైదాంతిక నిబద్ధతతో పోరాడిన మహా నాయకుడు అన్నారు .రైతాంగ సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన వారని, కొనియాడారు. రెండవ తరం నాయకులను తయారు చేయడంలో అత్యంత శ్రద్ధ వహించి నాయకత్వ బాధ్యతలు ఇచ్చి వారని అభివృద్ధి చేశారని తెలిపారు. గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలోని చెల్లూరు గ్రామంలో 1926 జూలై ఒకటో తేదీన వారు జన్మించారని తెలిపారు. మధ్యతరగతి ధనిక కుటుంబంలో జన్మించి ,కార్మిక వర్గ సిద్ధాంతం కమ్యూనిస్టు పార్టీలో చేరి చివరి వరకు ప్రజల కోసం పని చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు. ఇందులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, కలబంద రాందాస్, రాజ్ కుమార్ మధుబాబు, భానుప్రసాద్ సయ్యద్ గౌస్, ప్రశాంత్, మణికొండ ,నందు భాస్కర్ సురేష్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి అందజేత

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి వెంకటమ్మ నెలల క్రితం ఆర్గాన్ హాస్పిటల్ శంషాబాద్ లో, లింగంపల్లి వెంకటమ్మ చికిత్స చేయించుకు నందుకు గౌరవ మాజీ మంత్రి, జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డిని సంప్రదించారు. ఆయన స్పందించి లింగంపల్లి వెంకటమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన 1,00,000/- చెక్ ను వారి కుమారుడు వెంకటేష్‌కి, గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ సర్పంచ్ శంకర్చతుల మీదుగా గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సమీఉల్ల, మహేష్, లింగం గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, నర్సిమ రెడ్డి, అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు. శంకర్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఒక్క నేరస్తుడు కూడా శిక్ష నుండి తప్పించుకో వద్దు



మహబూబ్ నగర్ : జిల్లాలో ఒక్క నేరస్తుడు కూడా శిక్ష నుండి తప్పించుకోవద్దని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాళ్ల లో కోర్టు పిపిలు , అసిస్టెంట్ పి పి లు, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమీక్షా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని, న్యాయ శాఖా వారి సూచనలు సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ శిక్షల శాతం పెంచాలని అన్నారి అలాగే నేరస్తులకు శిక్షలు పడుటకు కోర్ట్ డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకూడదన్నారు. అలాగే కోర్ట్, వారెంట్స్ , సమన్స్, %వీజం% వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్ల్యూ.(నాన్ బేలబుల్ వారెంటులను) క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ధ, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. పి జనార్ధన్ , పరంధాములు గౌడ్, డీ.ఎస్.పి. వెంకట రమణ రెడ్డి, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్, కోర్టు కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలసిన మాచారం గ్రామ సర్పంచ్



నవతెలంగాణ - బాలానగర్

మండల పరిధిలోని మాచారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంత్రి వర్యులు,జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. మాచారం గ్రామం లోని పలు సమస్యలని,అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలని వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా జడ్చర్ల ఎమ్మెల్యే చర్లకోలా లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గిరిజన కో ఆపరేటివ్ చైర్మన్ రామావత్ వాల్య నాయక్,బాలానగర్ మండలవైస్ఎంపీపీ వడ్ల వెంకటాచారి, మహబూబ్ నగర్ జిల్లా గిరిజన నాయకులు జర్పుల లక్ష్మణ్ నాయక్,మురళీధర్ రాము నాయక్,సుప్ప రాజేందర్,పాక్య నాయక్, కృష్ణయ్య రాజు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ , టిఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి డిమాండ్ చేశారు.శనివారం టిటిడి కళ్యాణ మండపం ముందు స్కూల్ స్వీపర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దతు ప్రకటించారు. స్కూలు స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 6 రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు జరుగు తున్నాయి. ఈ దీక్షలకు మద్దతుగా బిజెపి జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మాచారి పాల్గొని మద్దతుగా మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు రాష్ట్ర ప్రభుత్వం స్కూలు సూపర్లను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేదాకా స్వీపర్లల పోరాటానికి అన్ని రకాల మద్దతు ఉంటుందని ప్రత్యక్షంగా పాల్గొంటామని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన, వనపర్తి జిల్లా కార్యదర్శి బాల గౌడ్,యాదగిరి గౌడ్, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి జయమ్మ ,వెంకటయ్య, చెంద్రాయుడు, బాలరాజు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల విచారణ

నవతెలంగాణ -పెబ్బేర్

పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని ఇండ్ల మంజూరు గురించి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల తేది 02/07/2023 నుండి తేది 5/7/2023 వరకు విచారణ జరుగుతుందని తహసీల్దార్ అబ్రహం లింకన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు విచారణ బృందానికి సహకరించాలన్నారు. అధికారుల బృందం మీ మీ ఇంటి వద్దకు వచ్చుచున్నారు కావున అందుబాటులో ఉండి విచారణకు కావాల్సిన సరైన సమాచారం ఇవ్వగలరని ఆయన కోరారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - ఆత్మకూరు

, అమరచింత మండల పరిధిలోని చిన్న కడుమురు హైస్కూల్ నందు శనివారం నూతన కమిటీ ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కమిటీ వేయడం జరిగిందని పేర్కొన్నారు. 17 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా శివకుమార్, కార్యదర్శిగా చరణ్, ఉపాధ్యక్షులుగా శ్రీను, సిద్ధార్థ, అమూల్య, సహాయ కార్యదర్శిగా శంకర్, భానుమతి, దమయంతి, రాకి కమిటీ సభ్యులుగా కార్తీక్, రాకేష్ ,రాము ,తిరుపతి, వెంకటేష్ పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



ప్రజా ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- 134 రకాల పరీక్షలు అప్ గ్రేడేషన్ హబ్ ను ప్రారంభం
- జోగులాంబ గద్వాల,అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి , డాక్టర్ అబ్రహం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని జోగులాంబ గద్వాల,అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మెహన్ రెడ్డి , డాక్టర్ అబ్రహం అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రేడియాలజీ ల్యాబ్ ను 94 లక్షల వ్యయంతో నిర్మాణం అయినా రేడియాలజీ హబ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హజరైయ్యారు.నూతన జనరేటర్ ను ప్రజా ప్రతినిధులు ప్రారంభించిన...ముందుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ హరీష్ రావు గారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యేలు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ అబ్రహం , ప్రజా ప్రతినిధులు జిల్లా వైద్యాధికారి వైద్యులు పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే గారు వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి గారితో మాట్లాడుతూ జాతీయ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిగద్వాల కు స్కిట్ స్కానింగ్ అవసరం , మెడికల్ కాలేజీ గురించి మంత్రిగారితో ఎమ్మెల్యే మాట్లాడడం జరిగింది. మంత్రిగారు స్థానికులంగా స్పందించి త్వరలోనే సిటీ స్కానింగ్ ఏర్పాటు చేస్తాం. ఆదేవిధంగా మెడికల్ కాలేజ్ సంబంధించిన జీవోను కూడా వారం 15 రోజుల్లో శాంక్షన్ చేస్తామని తెలిపారు.గద్వాలలో కొనసాగుతున్న 300 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను, నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రిగారు సూచించారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూజాతీయ వైద్య దినోత్సవం శుభాకాంక్షలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో సీఎం కేసీఆర్‌గారి నేతృత్వంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు హరీష్ రావు గారి ఆధ్వర్యంలో వైద్య రంగానికి పెద్దపీట వేయడం జరిగింది గతంలో ఈ ప్రాంతంలో సరేనా వైద్య సదుపాయాలు లేక ఈ ప్రాంతం నుండి ప్రజలు కర్నూలు, హైదరాబాదు వంటి ప్రాంతాలకు వైద్య సదుపాయాల కోసం ప్రజలు వెళ్లేవారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ప్రధానమైన ఆరోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సరైన వైద్యం అందినప్పుడు కర్నూలు వంటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు దారిలోనే కొంతమంది ప్రాణాలను కోల్పోవడం జరిగేది ఇలాంటి ఎన్నో సంఘటనలు గతంలో జరిగాయని అని పేర్కొన్నారు. గద్వాల జిల్లా ఆస్పత్రిలో తెలంగాణ డయాగ్నోసిక్ ద్వారా ఉచితంగా 57 రకాల పరీక్షలను నిర్వహించేవారు కానీ వాటిని పెంచి నేటి నుంచి 134 రకాల పరీక్షలకు చేసే విధంగా ఇప్పటివరకు టి- డయాగ్నోసిక్ 10 కోట్లకు పైగా ఉచిత టెస్టులను 57.68 లక్షలు మందికి రోగాలకు ప్రయోజనం చేశారు.నేడు రాష్ట్రంలో గద్వాల జిల్లాలలో నూతన రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్ ను ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందన్నారు. గద్వాల కూడా నేడు ప్రారంభించడం జరిగింది చాలా సంతోషం పేద ప్రజలక పేద ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన ప్రైవేట్ ల్యాబ్ లో స్కానింగ్ చేసుకోవడానికి డబ్బులను ఖర్చు పెట్టలేక ఇబ్బంది పడుతున్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వాసుపత్రి లోనే ల్యాబ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ, ఎంపీపీ లు విజయ్, ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర రెడ్డి, రాజశేఖర్ , ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్స్ మురళి, శ్రీను ,నరహరి గౌడ్ , కృష్ణ మహేష్, శ్రీమన్నారాయణ, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి, సీతారాములు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ కిషోర్, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్షలు





నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 46 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 85శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. వనపర్తి జిల్లాలో 13684 అభ్యర్థులకు గాను ఉదయం 10:00 నుంచి 12:30 వరకు జరిగిన పేపర్ 1 కు 11725 మంది హాజరు కాగా 1959 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన పేపర్ 2 గ్రూప్ 4 పరీక్షకు 11683 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 2001 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగాయని తెలియజేశారు.

వెల్దండ : మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెల్దండ ఆదర్శ పాఠశాలలో శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్ష ప్రశాంతం ముగిసింది. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో 702 మంది అభ్యర్థులను పరీక్షకు అలా చేయగా 563 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరై య్యారు. పరీక్ష కు అలర్ట్ చేయగా మరో 139 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్‌హాజర్ అయినట్లు నిర్వాహకులు తెలిపారు. వెల్దండ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు సి పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

తిమ్మాజీపేట : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెండు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి పరీక్ష కేంద్రంలో 288 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 62 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాలేదు. అదేవిధంగా రెండో పరీక్ష కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది అభ్యర్థులకు గాను 46 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాలేదు. ఒక్కో పరీక్ష కేంద్రానికి పదిమంది అధికారులను నియమించారు. గ్రూప్-4 పరీక్ష సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రూప్ 4 పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

మహమ్మదాబాద్: మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో శనివారం జరిగిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడంతో. ఈ పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థులు దూర ప్రాంతాల నుంచి గ్రామంలో తినడానికి హెూటల్ సౌకర్యం లేనందున. గ్రామ సర్పంచ్ కే యం అనసూయ నారాయణ ఆధ్వర్యంలో 800 మంది అభ్యర్థులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నంచర్ల గ్రామంలో గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడంతో గ్రామానికి ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు.గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడంతో గ్రామంలో భోజన వసతులు లేనందున, దూర ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ఎమ్ నారాయణ, ఉపసర్పంచ్ పావని, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీను, వీరాజీ,మధు,జావేద్, రామచంద్రయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గండీడ్ : మండల పరిధిలోని వెన్నచెడ్ గ్రామంలో శనివారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడంతో అభ్యర్థులకు పరీక్ష ఉదయం 2.30 మధ్యాహ్నం రెండు విభాగాలుగా ఉండటంతో అభ్యర్థులకు గ్రామంలో హెూటల్స్ లేనందున భోజన సదుపాయం ఉండకపోవచ్చు అని గ్రహించిన బియంఆర్ పౌండేషన్ సభ్యులు సమస్యను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే ఆయన భోజన సదుపాయాలను బిఎంఆర్ సభ్యుల ద్వారా ఏర్పాటు చేయించారు.సుమారు వెయ్యికి పైగా అభ్యర్థులు భోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎంఆర్ సభ్యులు, ఇజాజ్ పాషా, పాల్గొన్నారు.

టిఆర్ఎస్ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవ తెలంగాణ- మిడ్జిల్

వడ్లు కొనుగోలులో తరుగు లేకుండా కొనుగోలు చేయాలని రైతు మిల్లర్లను పిఎసిఎస్ సొసైటీని సిబ్బందిని, నిలదీస్తే పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలను, రైతు రాఘవేందర్ ఇంటి పైకి తీసుకెళ్లి దాడి దాడి దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని దాడి చేసిన టిఆర్ఎస్ నాయకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన రైతు చిక్కొండ రైతు రాఘవేందర్ ఇంటికి వెళ్లి కొనుగోలు జరిగిన దాడి జరిగిన సంఘటనపై స్థానిక రైతులతో కలిసి జరిగిన సంఘటన పైన వివరాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన వ్యవసాయంలో పండించిన వడ్లను గత నెల ఎనిమిదో తేదీన 254 బస్తాలకు ధాన్యం నాణ్యత పరిశీలించి టోకెన్ ఏఈఓ ఇచ్చారు. పిఎసిఎస్ కొనుగోలు చేసి రైస్ మిల్లుకు తీసుకెళ్లారు 254 బస్తాలకు 13 బస్తాలు తరుగు తీస్తామని సిబ్బంది చెప్పడంతో రైతు ఒప్పుకోలేదని తెలిపారు. రైతు ఓటిపి చెప్పడం లేదని కొనుగోలు చేసిన ధాన్యాన్ని గత నెల 29న రైసుమిల్లి నుండి డీసీఎం ద్వారా రైతు ఇంటి దగ్గరికి తీసుకురావడంతో రైతు ఈ దాన్యము నావి కావు నాణ్యతలేని ధాన్యాన్ని నా ఇంటికి ఎలా తీసుకొస్తారని రైతు పిఎసిఎస్ సిబ్బందిని నిలదీశారు. కానీ రైతు లేనప్పుడు చైర్మన్ అధికార పార్టీకి చెందిన ఎంపీపీ సుదర్శన్, జెడ్పిటి భర్త బాలు సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, మిడ్జిల్ సర్పంచ్ భర్త వెంకట్ రెడ్డి మరియు ఇతరులు బిఆర్ఎస్ 100 మంది కార్యకర్తలు వచ్చి రైతుపై దాడి చేసి ధాన్యాన్ని ఇంటి ముందర పారబోసి వెళ్లారని తెలిపారు. ధాన్యాన్ని దించుకోకుంటే రైతును చంపుతామని బెదిరించిన టిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే రైతులను బెదిరింపులకు దాడులకు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్పడుతున్నారని దీని వెనుక జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అండతోనే రైతు రఘు పై దాడి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దాడిని చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల పైన కూడా దాడి చేశారని తెలిపారు. రైతులే దాడి చేయాలనుకుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కరు కూడా గ్రామాలలో తిరగలేరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గడ్డల మధు, జంగయ్య, కృష్ణయ్య ,భాస్కర్ ,నరేష్, నాగరాజు, బసవరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నల్లచెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి : వనపర్తి పట్టణం శివారులో ఉన్న నల్ల చెరువును జిల్లా ప్రజలు ఆహ్లాదం కోసం వాడుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి తో కలిసి నల్ల చెరువును సందర్శించారు. చెరువు చుట్టూ ఒక ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటాలని, ప్రజలు ఉదయం సాయంకాలం సేద తీరేందుకు, పిల్లలు ఆహ్లాదం కొరకు సందర్శించే విధంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవసరం అయినప్పుడు ఒక సమావేశం లేదా వేడుక నిర్వహించుకునే విధంగా చూడాలని సూచించారు. మంచి మొక్కలు నాటేవిధంగ చూడాలని ముందుగా ఎక్కడెక్కడ ఎలా నాటాలి అనేది ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

నవతెలంగాణ
వనపర్తి
2
ఆదివారం 02 జూలై 2023

విద్యుత్ సరఫరా నిలిపివేత

అయిజ : అయిజ మున్సిపాలిటీ 33/11 కె. వి సబ్ స్టేషన్ టౌన్:1 ఫీడర్ లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డి.ఈ నీలి గోవిందు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం మాట్లాడుతూ ఆదివారం పట్టణ ప్రాంతంలో పలుచోట్ల విద్యుత్ 7 గంటల పాటు అంతరాయం ఉంటుందన్నారు. ఎందుకంటే పట్టణ ప్రాంతంలో పెద్ద వాగు బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా విద్యుత్ లైన్ ను ప్రక్కకు మార్చుట మరమ్మతులు కారణంగా.అంబేద్కర్ చౌక్, పాత పోలీస్ స్టేషన్, దుర్గ నగర్, మాల పేట మరియు పాత బస్టాండ్ ఏరియా పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని వారు తెలిపారు.కావున ప్రజలు సహకరించాలని వారు తెలిపారు.

నిప్పంటుకొని పట్టుకొని కొబ్బరి చెట్లు దగ్ధం



నవతెలంగాణ- వీపనగండ్ల

నిప్పంటుకొని కొబ్బరి చెట్లు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో గ్రామానికి చెందిన రేగుల, సునీత దేవి చెందిన వ్యవసాయ పొలంలో కొబ్బరి చెట్లు, వ్యవసాయ బావి, మోటర్ పైపులు నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పటించినట్లు సుమారు 50,000 నష్టం వాటిల్లినట్టు బాధితురాలు తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం పట్ల రజకుల హర్షం

నవ తెలంగాణ- పెబ్బేరు

రజక సొసైటీలకే ప్రభుత్వ ధోబి సేవలు తెలంగాణ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది అని జిల్లా రజక సంఘం యువజన అధ్యక్షులు శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థల దోబీ సేవలు ఇకనుండి రజక సొసైటీలకే ఇవ్వాలని నిర్ణయించింది. గురుకులాలులు, వసతి గృహాలు, క్రీడా హాస్టల్లో, దేవాదాయ శాఖ,%క్మడదీ%, పోలీసు శాఖ,%జవీజు,ఐనాూఎఎూ% ఆసుపత్రులోని దోబీ సేవలను రజక సొసైటీలకే కేటాయిస్తూ బీసీ సంక్షేమ శాఖ ఉతర్వులు జారీ చేసిందని రజక కులస్తుల తరపున జిల్లా రజక సంఘం యువజన అధ్యక్షులు ,పెబ్బేరు రజక సంఘం అధ్యక్షులు ఇటిక్యాల శ్రీకాంత్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

ఆత్రుత పెరిగిన" బీసీ బందు

నవతెలంగాణ -ఆత్మకూర్

బీసీ కులవృత్తుల చేసుకొనే జీవించే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి బీసీ బందు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవడానికి, పూజిత పత్రాలు పొందుటకు బీసీలు పత్రాల కోసం మీసేవ, కార్యాలయం తిరగడం ఆత్రుత పెరిగిందని చెప్పవచ్చు. కొన్ని కులాల వరకు మాత్రమే., బీసీలు 15 కులాలు మరియు ప్రధాన తెగల వారికి మాత్రమే. ప్రస్తుతం అవకాశం వారిలో. నాయి బ్రాహ్మణ, రజక, సగర/ ఉప్పర ,కుమ్మరి ,శాలివాహన, అవుసలి, కంసలి ,కమ్మరి, కాంచారి, వడ్డెర ,కృష్ణ బలిజ,వడ్డెర ,ఆరెకటిక, మేర. (దర్జీలు)మొదలగు మరియు ఎంబిసిలు మెయిన్ బాక్ వర్డ్ క్లాసెస్ ,ముఖ్యంగా వెనుకబడిన కులాలు వారికి సంచార జాతులు వారికి ప్రస్తుతం అవకాశం కల్పించడం జరిగింది. కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు .అయితే వీటిని పొందడానికి ఆన్లైన్లో నమోదు కొరకు కులం ,ఆదాయం ,ఆన్లైన్ దరఖాస్తు సర్టిఫికెట్లకు పొందుటకు ఆత్రుత పడుతున్నారు. ఇదివరకు ఆన్లైన్లో కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు చెల్లుబాటు అవుతాయి, ఆదాయ ధ్రువీకరణం ఏప్రిల్ 2021 వరకు ఉన్నవాటికి చెల్లుబాటు అవుతాయని ప్రభుత్వ ప్రకటించింది. రేషన్ కార్డులో పేరు లేక .,గత కొన్ని సంవత్సరాల క్రితం రేషన్ కార్డుల మంజూరు, సవరణల, నిలుపుదల ఉండటంతో గతంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అప్పటిలో రసీదులు పోగొట్టుకున్న వారు అప్పటి స్టేటస్ లేని వారు పేరు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆన్లైన్ దరఖాస్తు చేయుటకు కావలసినవి .

దరఖాస్తు దారుని ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,కుల ధృవీకరణ పత్రం ,ఆదాయ ధ్రువీకరణ పత్రం ,బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, పాన్ కార్డు (ఉన్నచో) దరఖాస్తు దారిని ఫోటో, దరఖాస్తు దాని ఫోన్ నెంబర్, వీటితో ఆన్లైన్లో లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని అట్టి దరఖాస్తు చేసుకున్న తర్వాత వచ్చే పారాన్ని సంబంధిత ఎంపీడీవో మండల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించవలెను, అక్కడి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జిల్లాకు వివరాలు పంపిస్తారు.

జాలి ఫోనిక్స్ మెటీరియల్స్ అందజేత

నవ తెలంగాణ- ఊట్కూర్


మండల వనరుల కేంద్రంలో విద్యాధికారి ఎం. వెంకటయ్య వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జాలి ఫోనిక్స్ మెటీరియల్స్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఆంగ్లం పై ఆసక్తిని పెంపొందిస్తూ, ప్రతియొక్క విద్యార్థి పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ సరస్వతి,ప్రధానోపాధ్యాయులు గోపాల్, బస్నేష్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరుల పాల్గొన్నారు

ముచ్చోని పల్లె గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- గట్టు

మండలం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోజిల్లా చైర్మన్ గొంగ్లళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గట్టు మండలం ముచ్చోని పల్లె గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుగౌరవ అధ్యక్షునిగా కే. నరసింహులు,అధ్యక్షునిగా కే. లింగన్న ఉపాధ్యక్షులుగా కే రాజశేఖర్ సురేష్ కార్యదర్శిగా నరేంద్ర సహాయ కార్యదర్శిలుగా గోవిందు, సోషల్ మీడియా ఇన్చార్జ్గావినోద్ కమిటీ సభ్యులుగా శేఖర్, కే వీరన్న కె.విరాంజనేయులు కే వీరేష్, కే వీరాంజనేయులు, కే నర్సింలు,కే భీమన్న, కే గోవిందు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ రాబోయే రోజుల్లో గద్వాల గడ్డను కుటుంబ పాలన నుండి విముక్తి చేసి పేదల తరపున అట్టడుగు వర్గాల తరపున బహుజన జెండా ఎగరేయాలని అన్నారు..

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

టిఎస్పీఎస్సీ గ్రూప్ 4 పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది. జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలో వివిధ విద్యా కేంద్రాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్పి తో పాటు అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, డిఎస్పి కే. సత్యనారాయణ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని, బందోబస్తు కు సంబంధించిన పలు సూచనలు ఇచ్చారు. పోలీస్ అధికారులు గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీకి తెలిపారు.

బీసీ బాలికల వసతి గృహం తనిఖీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

బిసి బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా బిసి అభివృద్ధి అధికారి డి.కృష్ణమాచారి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరము విద్యార్థినులతో మాట్లాడుతూ వసతి గృహం లో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, క్రమశిక్షణగా ఉండాలని, కాలాన్ని వృధా చేయకుండా మాంచిగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమములో వార్డెన్ మంజుల, సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

కొత్త కలెక్టరేట్‌లో.. ఏ శాఖ ఎక్కడంటే..!

- కొలువుతీరిన అన్ని శాఖలు
- నూతన ఉత్సాహంతో పరిపాలన సేవలు

నవ తెలంగాణ కందనూలు

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయములో వివిధ ప్రభుత్వ శాఖల వారిగా గదులను కేటాయించారు.జీ ప్లస్ టూ విధానం తో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనంలో ఏ కార్యాలయం ఎక్కడ ఉందో తెలుసుకోవడం కొంత కష్టమే. నాగర్ కర్నూలు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలో 2017 అక్టోబర్ 1వ తేదీన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన జరిపారు.ఈనెల జూన్ 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు లంచనంగా ప్రారంభించి జిల్లా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. సుమారు 12.30 ఎకరాల్లో రూ. 52.20 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన నిర్మాణం జరిపారు. దాదాపు 99 గదులకు పైగా ఉన్న ఈ భవనాన్ని వివిధ బ్లాక్‌లతో వర్గీకరించారు. వాటిలో 42 శాఖలకు కేటాయింపులతో అన్ని శాఖలు సమీకృత కార్యాలయంలో కొలువు తీరాయి.కింది అంతస్తు జీ, మొదటి అంతస్తు యఫ్, రెండవ అంతస్తు యస్ లో గదుల కేటాయింపులు జరిపారు. సుమారు మొత్తం 42 ప్రభుత్వ శాఖలు ఇందులోకి మారా పరిపాలన కొనసాగుతుంది. ప్రవేశ మార్గం నుంచి వస్తే ఏ శాఖకు ఎటువైపు వెళ్లాలో వివరిస్తూ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అందిస్తున్న సమాచారత్మక కథనమిది....

కింది అంతస్తుజీలో ...

జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జీ అంతస్తులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు గదుల కేటాయింపు జరిపారు. ఇందులో రూమ్ నంబరు జీ1లో జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయాన్ని, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయాన్ని, రూమ్ నంబరు జీ2లో ఏటీఎం, జీ3లో షాప్, జీ4లో కార్మిక శాఖ, జిల్లా వయోజన విద్య మరియు తూనికలు కొలతలు శాఖల కార్యాలయాలకు కేటాయించారు.రూమ్ నంబర్ జి 5ను ఎన్.ఐ.సి జాతీయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌గా, జీ6 జిల్లా మహిళా శిశు సంక్షేమ దివ్యాంగులు వయోవృద్ధుల కార్యాలయానికి కేటాయించారు. రూమ్ నంబరు జీ7లో సర్వే మరియు భూ రికార్డుల అధికారి కార్యాలయం , రూమ్ నంబరు జీ8ను కలెక్టరేట్ ఈ.డి విభాగాల కొరకు, జీ9లో కలెక్టరేట్ రికార్డ్ గది, 12, 13లో జిల్లా భూగర్భ జల శాఖ కార్యాలయం. రూమ్ నెంబర్ 16 సర్వర్ రూమ్,17 జిల్లా మైనింగ్



కార్యాలయానికి, రూమ్ నెంబర్ 18 ఎలక్ట్రికల్ రూమ్, జి 19 జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాంబర్, జి 20 స్టోర్ రూమ్, రూమ్ నెంబర్ 21 కలెక్టరేట్ విభాగాలు, 22 అటెండర్స్ రూమ్స్, 23 కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏవో చాంబర్, జి 24 కలెక్టరేట్ విభాగాలు, జి 25 స్టోర్ రూమ్, జి 26 అదనపు కలెక్టర్ రెవిన్యూ ఛాంబర్, జి 27 అదనపు కలెక్టర్ రెవిన్యూ సీసీ చాంబర్, జి 30 సర్వర్ రూమ్, జి 31 ఎలక్ట్రికల్ రూమ్, జి 32 స్టోర్ రూమ్, జి 33 గది కలెక్టరేట్ ఇన్ వర్డ్ అవుట్ వార్డ్ జిల్లా ఎలక్షన్ విభాగం, జి 36 ప్రధాన మీటింగ్ సమావేశం మందిరం ప్రజావాణి హాల్, జి 37 జిల్లా కలెక్టర్ ను కలిసి ఎందుకు వచ్చే ప్రజలకు వెయిటింగ్ హాల్, జి 38 అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సిసి చాంబర్, జి 39 అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల చాంబర్, జి 40 మినీ కాన్ఫరెన్స్ హాల్, జి 41 కలెక్టర్ పిఏ గది.జి 42జిల్లా కలెక్టర్ చాంబర్‌ను, ఇతర సదుపాయాలను ఏర్పరిచారు.అదేవిధంగా ఒకటి రెండు అంతస్తులు ప్రత్యేక సమావేశ మందిరాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా జిల్లా పర్యటనకు వచ్చే మంత్రుల కోసం కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ప్రత్యేకంగా గదులను కేటాయించారు.


మొదటి అంతస్తులో...

సమీకృత కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఎఫ్ 1వ నంబరు రూమ్‌ను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డీఆర్‌డీఓ, స్త్రీ నిధి, స్టాఫ్‌కు, ఎఫ్2వ నంబరు గదిని కార్యనిర్వాహక ఇంజనీర్ మిషన్ భగీరథ ఇంట్రా అధికారి,ఎఫ్ 3, 4లను జిల్లా పంచాయతీ శాఖ అధికారి కార్యాలయానికి, 5ను జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కార్యాలయం,ఎఫ్ 8లో జిల్లా పరిశ్రమల కార్యక్రమలంకు, ఎఫ్11లో ఎలక్ట్రికల్ పరికరాలకు, ఎఫ్12 నంబరు గదిని కాన్ఫ రెన్స్ హాలుగా,ఎఫ్ 14, 15వ నంబరు గదిని జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర శిక్ష కార్యాలయానికి, ఎఫ్16 వంటగది, ఎఫ్ 17వ నంబరు గదిని జిల్లా మద్య నిషేధ,ఆబ్కారీ శాఖకు, 18,19వ నంబరు గదులను జిల్లా పౌర సరఫరాల శాఖకు, 25 నంబరు గదిని జిల్లా పే మరియు అకౌంట్స్ కార్యాలయం, జిల్లా ఖజానా శాఖ కార్యాలయానికి, 26వ నంబరు గదిని జిల్లా వ్యవసాయ,సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ శాఖకు, 27వ నంబరును జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ సంక్షేమ శాఖకు, ఎఫ్28వ నంబరును జిల్లా సహకార సంఘాల శాఖకు,ఎఫ్ స్టేట్ ఛాంబర్ జిల్లా కు వచ్చే మంత్రులు వినియోగించేందుకు కేటాయించారు.

రెండవ అంతస్తులో...

సమీకృత కలెక్టరేట్‌లోని రెండవ అంతస్తులో వివిధ శాఖలకు గదుల కేటాయింపు జరిగింది. రెండవ అంతస్తులోని యస్1వ నంబరు గదిని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి ఎస్సీ కార్పొరేషన్ కు, యస్ 2,3 నంబరు గదుల ను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖకు, యస్ 4 గదిని మత్స్యశాఖ కార్యాలయానికి,యస్ 8 కాన్ఫరెన్స్ హాలుగా, యస్ 10 నంబరు గదిని జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ కార్యాలయాని కి, యస్13 14వ గదులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖకు, 15,16వ నంబరు గదులను జిల్లా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి, యస్ 17 వ నంబరు గదిని జిల్లా రోడ్లు మరియు భవనాల శాఖ కార్యాలయానికి, 18వ నం బరు గదిని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయానికి, 19,20వ నంబరు గదులను జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయానికి 25వ నంబరు గదిని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కు, 26,27,28 వ నంబరు గదులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు కేటాయించారు. ఇప్పటివరకు జిల్లాలో ఏ కార్యాలయానికి వెళ్లినా అక్కడ మరుగుదొడ్లు లేకపోవడంతో సాధారణ ప్రజలు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం నూతన కలెక్టరేట్ భవనంలో అవసరమైన ప్రాంతాల్లో టాయిలెట్స్ ఏర్పాటు చేశారు. విశాల మైన రహదారులు, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని శాఖల జిల్లా కార్యాలయాలన్నీ కొలువుతీరాయి.

స్వచ్ఛత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి



పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో సమీకృత కలెక్టరేట్లను నెలకొల్పింది. అధునాతన సౌకర్యాలు, సకల హంగులతో ఒకే చోట అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేసింది. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు అంతే జవాబు దారితనంగా సేవలందించేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది కృత నిశ్చయంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి. నూతన సమీకృత కార్యాలయాన్ని స్వచ్ఛత పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తోపాటు వివిధ పనుల అవసరాలకు వచ్చే ప్రజలు కూడా కార్యాలయ పచ్చదనం పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి



నవ తెలంగాణ - వనపర్తి

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అంకిత భావం తో పని చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన డయాగ్నస్టిక్ సెంటర్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ టి హబ్ నుండి ఆన్లైన్ ద్వారా ప్రారంభోత్సవం చేయగా జిల్లా కలెక్టర్ వనపర్తి డయజ్నాస్టిక్ సెంటర్లో హాజరయ్యారు. అనంతరం మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ బాలింతలకు, చిన్న పిల్లలకు అందుతున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. బాలింతలకు కే.సి.ఆర్. కిట్ ను అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రికి ఇంకా ఎలాంటి మౌలిక సదుపాయాలు కావలి, సమస్యలు ఏమున్నాయి, వైద్య సిబ్బంది కొరత ఏమైనా ఉందా ఇంకా ఖాళీలు ఎన్ని ఉన్నాయి అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యులతో సమీక్ష నిర్వహిస్తూ వైద్య వృత్తి చాలా పవిత్రమైన వృత్తి అని ప్రాణాలు రక్షించే దేవుడితో సమానమని కొనియాడారు. వనపర్తి జిల్లాలో మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల తో పాటు ఆధునికమైన డయాగ్నస్టిక్ సెంటర్ అందుబాటులోకి వచ్చిందని, అవసరమైన మేరకు వైద్య సిబ్బంది నియామకం సైతం జరిగినందున ఇక పేద ప్రజలకు చాలా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేద ప్రజలు అధికంగా వస్తారని వారికి వైద్యులు, వైద్య సిబ్బంది ఆదరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి రవిశంకర్, ఇతర డాక్టర్లు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

కొత్తకోట : వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా 32 సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేస్తున్న కొత్తకోట పట్టణ వైద్యుడు డాక్టర్ జపన్య ను మున్సిపల్ కో ఆప్షన్ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు జే.మిషేక్ , హాస్టల్ వార్డెన్ జె. బెనర్జీ లు శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేశ్వరీ రాములు యాదవ్, మల్లేష్, జె రత్నం, మాజీ వార్డు మెంబర్ సంధ్య ప్రసాద్, కుర్మయ్య యాదవ్, రాము సన్మానం చేస్తూ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తకోట : కనిపించని దేవుళ్ళ కన్నా కనిపించే దేవుళ్ళు డాక్టర్స్ మున్సిపల్ చైర్ పర్సన్ సుకేషినీ విశ్వేశ్వర్ అన్నారు. శనివారం బీసీ రాయ్ జయంతి సందర్భంగా డాక్టర్స్ దినోత్సవం కార్యక్రమం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ముందుగా డాక్టర్లను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అదేవిధంగా గతంలో ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు సరిగ్గా లేక నార్మల్ డెలివర్లు చాలా తక్కువ అయ్యేవి ఇప్పుడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నందున నార్మల్ డెలివర్లు అధికంగా అవుతున్నాయని అన్నారు. రోగులకు, గర్భిణీ స్త్రీలకు ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలను మరొకసారి ప్రజలకు తెరిపి, డాక్టర్స్ కూడా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ చెన్నకేశవ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ పిజె బాబు,కౌన్సిలర్స్ పద్మ అయ్యన్న,సంధ్య రవీందర్ రెడ్డి,తిరుపతయ్య, కో ఆప్షన్ వహీద్,పెంటన్న యాదవ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బి వికాస్, పట్టణ సంయుక్త కార్యదర్శి మహేష్,వినోద్ సాగర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కిరణ్,రాకేష్,వినోద్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవ సందర్భంగా అమరచింత పట్టణంలో గత 48 సంవత్సరాలుగా పట్టణ పరిసర గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ టి నరసింహారావు ,వారి కుమారుడు డాక్టర్ పి ప్రశాంత్ వారి సేవలను అభినందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలంపాష మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు నాన్యమైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో వారు ఎంబిబిఎస్ చదువు పూర్తయిన వెంటనే అమర చింత పట్టణంలో దవఖాన ప్రారంభించి జరిగిందని ,అప్పటినుండి ఇప్పటివరకు పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నవచైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అమర చింత విజయ్, సామాజిక కార్యకర్త మంగలి శివన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జులై 3న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నవ తెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జులై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రజా సంఘాల పోరాట మండల కమిటీ కన్వీనర్ బాల్ రెడ్డి అన్నారు . మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇళ్ల స్థలాలు అర్హులైన వారికి రేషన్ కార్డులు పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి విస్మరించిందన్నారు ఇదేవిధంగా దళితులకు మూడెకరాల భూమి దళిత బంధు రుణమాఫీ అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందన్నారు సమస్యల పరిష్కారం కోసం జులై 3న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మండలంలోని ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మహబూబ్ పాషా, కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళి మహబూబ్ పాషా ,మురళి తదితరులు పాల్గొన్నారు

కొత్తకోట : వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు జులై 3 న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను



విజయవంతం చేయాలని కన్వీనర్ నిక్సన్ కోరారు. శనివారం కొత్తకోట లో బాధితుల మాట్లాడుతూ ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి రేషన్ కార్డు సౌకర్యం, అర్హులైన వారికి పెన్షన్స్ సౌకర్యాలు, దళిత బంధు, బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం, దళితులకు మూడు ఎకరాల భూమి, రైతులకు రుణమాఫీ చేయాలని, డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో శనివారం దుంపయి కుంటలో పేదలు వేసుకున్న గుడిసెలు లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 68 సెంటర్లలో పేదలు వేసుకున్న గుడిసెల లబ్దిదారులు అందరికీ కూడా పట్టాల పంపిణీ చేసి వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల మూడు న కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.గృహలక్ష్మి పథకంలోని నిబంధనలు సవరించి అర్హులందరికీ పథకం వర్తింపజేయాలని కోరారు. గృహలక్ష్మి పథకం కింద ఇచ్చే డబ్బులను ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు. 2016 పెన్షన్ ను 3016లకు పెంచాలని , కొత్తగా రేషన్ కార్డులకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారానికి జరుగు కలెక్టరేట్ ధర్నాకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాసన్న, వసంత ,కవిత ,లలిత, మన్నెమ్మ ,బాబు ,సత్యమ్మ, భాగ్యమ్మ, శాంతమ్మ, సత్యమ్మ, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమ్మె జయప్రదం చేయాలి.,

- ఐఎఫ్టియు జిల్లా కోశాధికారిసి రాజు

నవ తెలంగాణ- ఆత్మకూరు

జులై 6 నుండి రాష్ట్ర వ్యాప్త గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కోశాధికారిసి రాజు పేర్కొన్నారు. అమరచింత పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గారికి సమ్మె నోటీసు ఇచ్చారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయాలని, పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలి, ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. గ్రామాలలో చెత్తాచెదారం మానవ జంతువుల మలం కుళ్లిపోయిన శివాల తొలగింపు మురికి కాలువల శుభ్రం చేస్తూ నిత్యం మలినాలతో సహజీవనం చేస్తూ ఉన్నారన్నారు. వేతనాలు ఇవ్వాలని చెబుతున్నప్పటికీ ఆ బాధ్యతనుండే ప్రభుత్వాలు తప్పుకుంటున్నాయన్నారు. గ్రామపంచాయతీలో జనాభ కు అనుగుణంగా కొత్త కార్మికు ల నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో 51 తీసుకొచ్చి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రామాలలో పంచాయతీలకు కొత్తగా వచ్చిన ట్రాక్టర్లు కేటాయించిన తర్వాత పంచాయతీ కార్మికులతోనే డ్రైవింగ్ చేయించడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై జూలై 6 నుండి జరిగే రాష్ట్ర నిలవధికా సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ ,నాగన్న, మొగిలి ,శ్రీను, బాలస్వామి, కురుమన్న, రామచంద్రి ,కథలన్నా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మంలో జన గర్జన సభ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్

నవతెలంగాణ- వీపనగండ్ల

ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో జన గర్జన సభ ఆదివారం రోజు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ అన్నారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోని అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి అని, రైతులకు సాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణం ఉచిత విద్యుత్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇల్లు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు .కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన జాగరణ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
ఆదివారం 02 జూలై 2023

కల్వకుర్తిలో ఘనంగా జాతీయ వైద్య దినోత్సవం..

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

జాతీయ వైద్య దినోత్సవం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది. మిత్ర ఫౌండేషన్ సభ్యులతోపాటు క్లాస్మేట్ క్లబ్ సభ్యులు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. డాక్టర్ శివరాం, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ యశోద తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



జై జవాన్ జై కిసాన్ ,డాన్ టు డస్క్

నవతెలంగాణ- కందనూలు

ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆదేశాల మేరకు శనివారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు శ్రీ రంగనాయక స్వామి ఆలయం కు చేరుకున్న వారికి ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. క్లబ్ పిలుపుమేరకు జై జవాన్ జై కిసాన్ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఆర్మీ జవాన్లను సన్మానించడంతోపాటు రైతులకు పలువురికి ఒక ఎకరాకు సరిపడే ఎరువులు విత్తనాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆలయ ఆవరణలో రెండు బెంచ్ లను ఏర్పాటు చేశారు వీధితోపాటు గ్రామానికి చెందిన పేద ఆర్యవైశ్య కుటుంబానికి ఒక నెల సరిపడే నిత్యవసర వస్తువులను అందజేశారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు మరియు హకీమ్ రాజేష్ లో మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎప్పటికప్పుడు పేదలను ఆదుకునేందుకు వాసవి క్లబ్ ముందు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కల్కిచర్ల రమేష్ రీజియన్ చైర్మన్ అర్థం శ్రీనివాస్ రీజియన్ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ క్యాబినెట్ ట్రెజరర్ ఆకుతోట మధుమోహన్ జోన్ చైర్మన్ బాదం శివకుమార్ చాటర్ ప్రెసిడెంట్ వాస రమేష్ పూర్వ అధ్యక్షులు సాయిబాబా రాధాకృష్ణ ప్రసాద్ క్లబ్ అధ్యక్షులు రమణ కార్యదర్శి శ్యాంసుందర్ వనితా క్లబ్ అధ్యక్షురాలు జ్యోతి కార్యదర్శి సంపూర్ణ కోశాధికారి పోలా అర్చన రవికుమార్ గ్రామ సర్పంచ్ నిరంజన్ దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

నిషేధిత నల్లబెల్లము, పట్టిక పట్టివేత

- వ్యక్తి అరెస్టు పరారీలో మరో ఇద్దరు
- ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నిషేధిత నాటు సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం, పట్టికను స్వాధీన పరుచుకుని విక్రయించే వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని అచ్చంపేట ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు శనివారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని గౌరీ శంకర్ కిరాణంలోని శివ కోటయ్య అను వ్యక్తి నుండి నిషేధిత నాటు సారాలో ఉపయోగించే 450 కిలోల నల్ల బెల్లం, 40 కిలోల పట్టికను స్వాధీన పరుచుకొని నమోదు చేయడం జరిగిందని అన్నారు. కల్వకుర్తికి చెందిన శంబు సంతోష్, రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు నల్లబెల్లంను సరఫరా చేసినట్లు విచారణకు తెలిసిందని, ఆ ఇద్దరు పరారీలో ఉన్నారని తెలిపారు. కిరాణా షాపులలో నల్లబెల్లము, పట్టికను విక్రయిస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ నవీన్ పాల్గొన్నారని తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ- బిజినేపల్లి.

మండలంలోని మంగనూరు గ్రామంలో గత వారం రోజుల క్రితం కరెంటు షాక్ తో చినగళ్ల శివ మృతి చెందాడు వారి కుటుంబాన్ని బిజినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుహాసిని రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అదేవిధంగా డాంగి ఎల్లయ్య గత రెండు రోజుల క్రితం చనిపోవడం జరిగింది వారి కుటుంబాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూచుకుల్ల సుహాసిని రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నెలికంటి గోపాల్ రెడ్డి శ్రీరాములు, మేతరి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహేష్ గౌడ్

నవతెలంగాణ- కల్వకుర్తి



నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ కు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం నాగేశ్వర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆయన చాంబర్లో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎంతగానో కృషి చేస్తుందని ఈ సందర్భంగా మహేష్ గౌడ్ అన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నగేష్ గౌడ్ కు ఎస్పి అభినందనలు తెలిపారు.

ఎస్పీ ని కలిసిన మాల మహానాడు జిల్లా కన్వీనర్

నవ తెలంగాణ - వంగూరు

నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కే మనోహర్ పుట్టినరోజు సందర్భంగా మాల మహానాడు జిల్లా కన్వీనర్ మబ్బు మల్లేష్ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా ఎస్పీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు.

క్లాస్మేంట్లో ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వాస రాఘవేందర్ డాక్టర్లను శాలువాతో సత్కరించి అనంతరం వారు మాట్లాడుతూకనిపించని ఆ దేవుడు అందరికీ ఊపిరి పోస్తాడు,, కనిపించే ఈ దేవుళ్ళు మనకు పునర్జన్మను ప్రసాదిస్తారు. వైద్యో నారాయణో హరి అంటారు,అంటే వైద్యుడు దేవునితో సమానం అంటారు.ఎన్నో జన్మల పుణ్య ఫలితం వలన, మన తల్లిదండ్రుల పుణ్య ఫలితం వలన ఈ పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతున్న , వివిధ రకాల స్పెషలిస్టులకు, అందరికీ "డాక్టర్స్ డే శుభ సందర్భంగా" ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారుఈ కార్యక్రమంలో క్లాస్మేంట్ క్లబ్ జిల్లా మహిళ అధ్యక్షురాలు నాగమణి బాబురావు మండల అధ్యక్షులు తేజ సురేందర్ రెడ్డి జనరల్ ఆస్పత్రి సూపరింటెంట్ రఘు వివిధ హోదాలో సేవలు నిర్వహిస్తున్న డాక్టర్లు పాల్గొన్నారు

కళాకారులను ఎమ్మెల్యే ఆదుకోవాలి

కొల్లాపూర్ రూరల్ : స్థానిక కళాకారులను ఎమ్మెల్యే ఆదుకోవాలని తెలంగాణ దండోరా.తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం.వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. స్థానిక కళాకారులను శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదుకోవాలని, కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో. కళాకారులు నాలుగో రోజు బిక్షాటం నిర్వహించారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ... గత మూడు రోజుల నుండి అంబేద్కర్ విగ్రహం ముందు రిలే నిరాహార దీక్షలు చేశామన్నారు. నాలుగో రోజు కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో బిక్షాటం చేయడ జరుగుతుందిలి. స్థానిక జానపద కళాకారులకు న్యాయం జరిగే వరకు, జానపద కళాకారుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా నాయకులు , రాజగోపాల్ మాదిగ, నాగరాజు మాదిగ, జానపద కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు కాటేపాగా నరసింహ, తాలూకా అధ్యక్షుడు రామకృష్ణ, కొప్పునూరు నరసింహ, సింగర్ జ్యోతి.తాలూకా కార్యదర్శిలు డప్పు మధు, పర్వతాలు, యాదగిరి, సలేశ్వరం, నాగరాజు, శంకర్, స్వాతి, శ్రావణి, సరిత, అంజనేయులు.పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్ 4 పరీక్షలు

- 85 శాతం హాజరు నమోదు
- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూలు జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంతం వాతావరణం లో,విజయవంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, తెలకపల్లి, తిమ్మాజీపేట, బిజినపల్లి, బల్మూర్, పెద్దకొత్తపల్లి, వెల్దండ మండలాల కేంద్రాల్లో నిర్వహించిన 50 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు మొత్తం 85% మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఉదయం 10:00 నుంచి 12:30 వరకు జరిగిన పేపర్ 1 కు గ్రూప్-4 పరీక్షలకు 16,632 మంది అభ్యర్థులకు గాను 14,126 మంది అభ్యర్థులు నేటి గ్రూప్ 4 పరీక్షకు హాజరు కాగా 2506 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన పేపర్ 2 గ్రూప్ 4 పరీక్షకు 16,632 మంది అభ్యర్థులకు గాను 14094 మంది అభ్యర్థులు నేటి గ్రూప్ 4 పేపర్ 2 పరీక్షకు హాజరు కాగా 2539 మంది మధ్యాహ్నం పేపర్ 2 పరీక్షకు గైర్హాజరైనట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూలు కలెక్టరేట్ నుంచి నేరుగా ప్రత్యక్షంగా ఈ పరీక్షలను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించి, జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.అభ్యర్థుల హాజరు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి, వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు.అదనపు కలెక్టర్ మోతిలాల్ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ నుంచి ప్రశ్నపత్రాలను 14 రూట్ల ద్వారా 50 పరీక్ష కేంద్రాలకు పటిష్ట భద్రత మధ్య ప్రశ్నపత్రాలను తరలించే ప్రక్రియను పర్యవేక్షించారు.జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి ఫ్లయింగ్ స్క్వాడ్ గా జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు.నాగర్ కర్నూల్ ఆర్డీఓ నాగలక్ష్మి, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కలెక్టరేట్, రెవిన్యూ పోలీస్ శాఖల అధికారులు కర్ణాకర్, నీరజ గ్రూప్ 4 పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన గ్రూప్ 4 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 408 మంది అభ్యర్థులు పరీక్ష రాయవలసి ఉండగా పరీక్షకు 351 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని 57 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మదిలేటి తెలిపారు.

గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ







నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని గుడిసెలు వేసుకున్న పేద ప్రజలందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుడిసెలు వేసుకున్న పేదలందరితో కలిసి సమావేశం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పెంట్లవెల్లి లో 22 ,27 సర్వే నెంబర్లలో 14 ఎకరాల 36 గంటల భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల కోసం గత కొన్ని ఎళ్ల క్రితం కొనుగోలు చేసి నేటికీ పంచకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇస్తామని ఆర్భాటంగా ప్రచారం చేసింది తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు. రాష్ట్రంలో 70 కేంద్రాల్లో పేదలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటాలు ఈ పోరాటాల్లో లక్ష మంది పేద ప్రజలు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేయడం తగదని ఆయన అన్నారు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదలకు ఇళ్ల స్థలం వచ్చేవరకు ఎర్రజెండా అండగా ఉంటుందని ఆయన పేదలకు భరోసా ఇచ్చారు.పేదలు వేసుకున్న గుడిసెల లబ్ధిదారులకు పట్టాలిచ్చి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పేదలకు ఇంటి జాగా ఇచ్చేవరకు పేదలందరిని ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.గత మూడురోజులుగా పేదలు గుడిసెలు వేసుకొని హద్దులు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. రాత్రి, పగలు వంట చేసుకొని స్థలాలు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని భీష్మించుగా పేదలు కూర్చున్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే గీత, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి శివ వర్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జల్లాపురం సురేందర్, రామకష్ణ, ప్రమీల, రాము, రమణమ్మ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డిఈవో

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా జెడ్పిహెచ్ఎస్ గగ్గలపల్లి పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన సభా కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ అధ్యక్షత వహించినారు ముఖ్యఅతిథులుగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, పాఠశాలలో తన ఆర్థిక సహకారంతో జెఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గగలపల్లి గ్రామ వాస్తవ్యులు జమ్ముల సతీష్ రెడ్డి పాల్గొని గ్రామాభివృద్ధికి తన వంతుగా మొదట పాఠశాల గ్రామమునకు సుదూరం గా ఉన్నందున పాఠశాలకు రక్షణను మెరుగుపరుచుటకు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల కోరిక మేరకు సీసీ కెమెరాలు తన వంతు కర్తవ్యం గా ఏర్పాటు చేసినట్లుగా ముందు ముందు పాఠశాలకు అవసరమైన సహకారంను అందించగలనని సతీష్ రెడ్డి సభాముఖంగా హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ శ్రీరామస్వామి, గ్రామ యువకులు జయకృష్ణ , డిఎస్ఓ కృష్టారెడ్డి, లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎవరెస్టు అధ్యక్షులు బుచ్చన్న గ మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతిలో 10/10 తెచ్చుకున్న విద్యార్థులకు ఉచితంగా కళాశాల విద్యను అందించగలమని హామీ ఇచ్చారు . రామకృష్ణ వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా పాఠశాల అభివృద్ధికి సహకరించగలనని చెప్పారు. జెఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు సీసీ కెమెరాలు దాత శ్రీ సతీష్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని అభివృద్ధి చెందితే ఈ పాఠశాల తరగతి గదులు అన్నింటికి డిజిటలైజేషన్ చేస్తానని హామీ ఇచ్చారు. డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన విద్య అందించడంతో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయలు కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం నాగరాజు, బంధం పరమేశ్వర ప్రసాద్ గారు అనంతరామశర్మ సత్యనారాయణ పి అశోక్ శ్రీమతి కే విజయలక్ష్మి సంధ్యారాణి అరుణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

3వ కలెక్టరేట్ ముట్టడి

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

ఇండ్లు,ఇళ్లస్థలాల సమస్యలపై జులై 3వ తేదీన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని వారి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెద్దకొత్తపల్లి, పెద్ద కార్ పాముల గ్రామంలో సర్వే నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం అందజేయడం జరిగిందని వారు అన్నారు. ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు అర్హులైన ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని వారికోసం ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో ముట్టడి జరుగుతుందని, అట్టి ముట్టడి కార్యక్రమానికి అర్హులైన వారు, దరఖాస్తు చేసుకున్నవారుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పోరాటాల ఫలితమే పోడు భూములకు హక్కు పత్రాలు : తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్





పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సుదీర్ఘకాలం గిరిజనులు,గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల ఫలితంగానే నేడు ప్రభుత్వం 4 లక్షల ఎకరాలపై హక్కు పత్రాలను ఇస్తున్నది. పోడు పోరాటంలో గిరిజనులు, గిరిజన సంఘాలు నాయకులపై పెట్టిన కేసులు అన్నిటిని ఎత్తివేయాలని ఆసిఫాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చీఫ్ సెక్రటరీని ఆదేశించడాన్ని తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ అశోక్ ఎం శంకర్ నాయక్ లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజనులు, ఇతర పేదలు 13 లక్షల ఎకరాల్లో పోడు భూములను సాగు చేస్తున్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం వారందరికీ హక్కులు కల్పించాలని గత 9 సంవత్సరాలుగా గిరిజనులు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు వీరోచితంగా పోరాటాలు నిర్వహించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ప్రయోగించి వేలాది మందిపై అక్రమ కేసులు పెట్టింది. వందలాదిమంది జైళ్లకు వెళ్లారు. ఇప్పటికీ అనేకమంది కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా వీరోచితంగా పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 11:50 లక్షల ఎకరాలపై హక్కులు కల్పిస్తామని ప్రకటించారు. కానీ నేడు కేవలం 4 లక్షల ఎకరాలపై, 1 లక్ష 51 వేల మంది గిరిజనులకు హక్కు పత్రాలు ఇవ్వడం అన్యాయం. మరో 7.50 లక్షల ఎకరాల పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా నిరాకరించడం వలన శాశ్వత పరిష్కారం ఎలా అవుతుందో ప్రభుత్వం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా పంపిణీ చేస్తున్న పోడు హక్కు పత్రాలు అన్ని జిల్లాల్లో సమాంతరంగా పంపిణీ చేయకపోవడం వలన లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ఒకవైపు ముఖ్యమంత్రి ,మంత్రులు పోడు భూముల పంపిణీకి జిల్లాలకు వెళ్లిన సందర్భంగా అనేక మంది గిరిజన సంఘం, గిరిజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం, గృహనిర్బంధం విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. . గిరిజనులు, పేదల దరఖాస్తులను తిరస్కరించిన వాటన్నిటిని తిరిగి పునర్ పరిశీలించి హక్కులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.

ఈవీఎంలను కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- కందనూలు

ప్రతి ఈవీఎంనూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వాటిల్లో ఏ దశలోనూ ఎటువంటి సమస్యలూ తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న ఎన్నికల కోసం నిర్వహిస్తున్న ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీని (ఫస్ట్ లెవెల్ చెకింగ్), ఈవీఎంలను భద్రపర్చే తీరును ఈవీఎం గోడౌన్‌లో శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీని చేపట్టారు. ఈవీఎంల గోడౌన్‌లోకి వెళ్లి ఈవీఎం బ్యాలెట్ యూనిట్ (బీయూ), కంట్రోలింగ్ యూనిట్ (సీయూ), వీవీ పాట్ యంత్రాలను మొదటి దశలో పరిశీలించారు. ఈవీఎంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన ఈవీఎంలను వేరుగా భద్రపర్చే విధానాన్ని, భద్రతా సిబ్బంది నిబంధనలను, బ్యారికేడింగ్ విధానాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఎన్నికల విభాగం డిటి రాఘవేందర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తెలంగాణ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

. నవతెలంగాణ -వంగూరు

ఉమ్మాపూర్ గ్రామంలో ఆర్యపల్లి నిరంజన్ మాజీ సర్పంచ్ భార్య ఈశ్వరమ్మ అనారోగ్యం కారణంగా మరణించారు. అది తెలుసుకున్న వారి కుటుంబానికి క్యామ మల్లయ్య మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శించి 10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన ఆదుకోవటంలో ముందు ఉంటానని తెలిపారు. అనునిత్యం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ తంగేళ్ల భగవంతు, మల్లయ్య సత్యనారి, వెంకటయ్య, చందు, శ్రీశైలం, పరమేష్, గణేష్, బాలస్వామి, శ్రీను, జగతయ్య కాంగ్రెస్ కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

సికిల్ సెల్ఎనీ మియా వ్యాధికి వైద్య పరీక్షలు



ఉప్పునుంతల : మండల కేంద్రంలో శనివారం జడ్పీహెచ్ఎస్, తాడూరు, మరియు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో 310 మందికి పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ స్వప్న తెలిపారు. అనంతరం అమె మాట్లాడుతూ ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి నిరంతరం నొప్పి ,అలసట ,రక్తహీనతతో సహ అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని ఇది వారి జీవన నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. అందుకొరకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మిషన్ను ఈరోజు మధ్యప్రదేశ్ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సికిల్ సెల్ రోగులను పూర్తిగా ట్రాక్ చేయడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి ఒక వెబ్ పోర్టల్ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇది రక్తహీనత నిర్మూలనకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న ,డాక్టర్ బిక్కులాల్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ జోన్స్ ,సూపర్వైజర్లు శంకరమ్మ ,ప్రభావతి ,ఎఎన్ఎం లు, హెల్త్ అసిస్టెంట్లు ,ఆశాలు మరియు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం




నవతెలంగాణ - వంగూరు

వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ గువ్వల బాలరాజు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధుల ద్వారా 20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డును పనులను సర్పంచ్ చెన్నయ్య ఎంపీటీసీ గీతా విజయపాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకముందు మరింత డెవలప్ కోసం ప్రయత్నం చేసి పోల్కంపల్లి గ్రామాన్ని ముందంజలో ఉంచుతామని వారు అన్నారు. కార్యక్రమంలో కేటీఆర్ సేవాసమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుదురి సాయన్న, మాజీ ఎంపిటిసి నాగయ్య ,ఎఈఓ లలిత పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు..

- నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్..



నవతెలంగాణ- వెల్దండ

నేడు తరగతి గదిలో చదువుతున్న విద్యార్థుల వద్దనే దేశ భవిష్యత్తు ఉందని నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ అన్నారు. శనివారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోనుగోటి రవీందర్ రావు జన్మదినం పురస్కరించుకొని కోట్రా గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రాథమికోన్నత పాఠశాల , అంగన్వాడి విద్యార్థులకు నోటు పుస్తకాలు , పలకలను బాలాజీ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలాజీ మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మానవతా దృక్పథంతో చేయూతనందించడం అభినందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు , చిన్నారులకు పలకలు అందించడం ప్రతి విద్యార్థికి ప్రోత్సాహకం కావాలని బాలాజీ సింగ్ అన్నారు. అనంతరం గ్రామంలో కొట్ర గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన కేకులు కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి నాయకులు వెంకటయ్య , రవీందర్ యాదవ్ , బాల్ రాజ్ , మల్లేష్ , నరసింహ, అర్జున్ , జంగయ్య , రామస్వామి ,రమేష్ గౌడ్, కృష్ణరావు, శివ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామారావు, కృష్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
జోగులాంబ గద్వాల జిల్లా
ఆదివారం 02 జూలై 20223

ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో 1997లో గ్రామంలోని పేదలకు 314 సర్వే నెంబర్లు 192 ఇండ్ల పట్టాలు పేదలకు పంపిణీ చేశారని కానీ స్థలాలు చూపించలేదని వెంటనే స్థలాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కుమ్మెర గ్రామంలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు పట్టాలు ఇచ్చి అదే భూమి నుండి నీటి కాలువను తీయడం ప్రభుత్వ పాఠశాల నిర్మించడం జరిగిందని అన్నారు ఆ భూమి పోయిన ఇంకా దాదాపు 7 ఎకరాల భూమి ఖాళీగా ఉందని అందులో పేదవాళ్లందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు గ్రామ పేదలు అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఉండడానికి ఇంటి స్థలం కావాలని కోరుతున్నారని అన్నారు 2006లో కూడా కొంతమంది కి ఇంటి స్థలాలు పట్టాలు ఇచ్చారు కానీ స్థలాన్ని చూపించలేదని అన్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి పేద వాళ్ళందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న గ్రామస్తులు రాజు రామస్వామి వెంకటయ్య వెంకటమ్మ రాములు తదితరులు పాల్గొన్నారు.



మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

మన ఊరు మనబడి కార్యక్రమం క్రింద నిర్మించే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇంజనీరింగ్ అధికారులను శనివారం ఆదేశించారు.కలెక్టర్ సమావేశ మందిరంలో మన ఊరు మన బడి గ్రామ పంచాయితీ భవనం హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో నిర్మిస్తున్న సబ్ సెంటర్ల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మన ఊరు మనబడి కార్యక్రమం కింద టాయిలెట్స్,కిచెన్ షేడ్స్,కాంపౌండ్ వాల్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీ భవనం పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కాంట్రాక్టర్ పనులు తొందరగా పూర్తి చేసి కాంపౌండ్లలో మొక్కలు నాటాలన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ,నరేందర్,డిఈ,ఏఈ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -మగనూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మండల విద్యాధికారి కార్యాలయం ముందు ధర్నా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మాగనూరు మండల విద్యాధికారి కార్యాలయం ముందు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు మాట్లాడారు మధ్యాహ్న భోజన కార్మికుల మెనూ ఛార్జీలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాలని కోడిగుడ్డుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా 2022 మార్చిలో ప్రకటించిన 3000 గౌరవ వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు.. మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు ప్రమీల,మండల కార్యదర్శి శంకరమ్మ మట్లాడుతూ జూలై 10,11,12 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మూడురోజుల పాటు టోకెన్ సమ్మెకు యూనియన్ పిలుపు నిచ్చిందన్నారు .మాగనూరు మండలంలో మూడురోజుల టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్ష్మీ దేవమ్మ, మండల సహాయ కార్యదర్శి గంగమ్మ, గౌసియా,రాధ, సుగుణమ్మ,వెంకటమ్మ,గజలమ్మ,మారమ్మ ,గంగమ్మ తదితరులుతో పాటు 30 మంది పాల్గొన్నారు.

రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. .

నవతెలంగాణ -మరికల్

నారాయణపేట జిల్లా వి 3 విలేఖరిగా పనిచేస్తున్న పేట జిల్లా జక్లేర్ గ్రామానికి చెందిన రవి గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. నారాయణపేట జిల్లా నాన్ అక్రిడేషన్ కమిటీ అధ్యక్షులు ఇమామ్ శనివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వి3 విలేఖరి గా పనిచేస్తున్న రవి అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందన్నారు. మృతి చెందిన రవి కుటుంబంలో ఇద్దరు సంతానం ఉన్నారని ఆయన వివరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విలేకరి రవి కుటుంబానికి రూ,20 లక్షల ఆర్థిక సహాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రవి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చదువుకై పిల్లలను హాస్టల్ వసతి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం నుండి రవి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాజశేఖర్, ఆనంద్ , భీమ్ రాజ్ ,సయ్యద్, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా దామర గిద్ద మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యల గురించి జులై 6వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరవధిక సమ్మెలో భాగంగా వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్ల మండల యూనియన్ కార్యదర్శి చంద్రప్ప, వినాయక్, వెంకటప్ప ,భీమప్ప, లాలప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి

నవ తెలంగాణ -మరికల్

మండల పరిధిలోని చిత్తనూర్ జూరాల ఆర్గానిక్స్ ఫార్మ్స్ అండ్ ఇండస్ట్రీస్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని, ప్రజలు గత సంవత్సరన్నర ,కాలంగా పోరాటం జరుగుతూనే ఉంది. దానిలో భాగంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎక్లాస్పూర్ గేట్ దగ్గర కంపెనీకి ఎదురుగా రిలే నిరవధిక దీక్షలను ప్రారంభించిన కుల నిర్మూలన పోరాట సమితి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ ప్రారంభించారు. కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె చక్రవర్తి, అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు నిరవధిక రిలే ధర్నాల్లో కూర్చున్న రైతులు, బండారి మల్లేష్, ,యు నాగమ్మ , చంద్రమ్మ , కూతల శివలింగమ్మ , పార్థిపురం నర్సప్ప, పూలదండతో దీక్షలో కూర్చున్నారు. ఈ రిలే దీక్షలకు మద్దతుగా పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ సుదర్శన్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగేష్ , టిఎఫ్టియ నాయకులు యాదగిరి, కెఎన్పిఎస్ మహాదేవ్, ఏక్లాస్ పూర్ రైతు మండలి నాయకులు రామచంద్రయ్య , కే ఏ ఎన్ పి ఎస్ నారాయణపేట జిల్లా కన్వీనర్ ఎస్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

కందనుల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

బిజినేపల్లి : రాబోయే ఎన్నికలలో కందనులు గడ్డమైన కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ దిశగా ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నాంది పలకాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోచుకుల్ల సుహాసన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల కంటి గోపాల్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న కాంగ్రెస్ పార్టీకి జీవం పోసి గత ఐదు సంవత్సరాలుగా బిజినపల్లి మండలం తో పాటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలుపు దిశగా తయారు చేశామని అంచలంచలుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన తర్వాత ఇద్దరు బడా నేతలు చరవైపు తగులు పెట్టుకొని పార్టీని అపహాస్యం చేసే స్థితికి తెచ్చారన్నారు. రోజుకు ఓ పార్టీలు మారే నాయకులను నమ్ముకుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని వాపోయారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి గ్రామ అధ్యక్షులు భగవంతు గౌడు కత్తె ఈశ్వర్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ కటిక శ్రీను సత్యం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ కారుకొండ శ్రీనివాస్ గౌడ్ హరీష్ రెడ్డి ఆంజనేయులు సత్యం తదితరులు ఉన్నారు.

ముచ్చోని పల్లె గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - గట్టు

మండలం నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలోజిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గట్టు మండలం ముచ్చోని పల్లె గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుగౌరవ అధ్యక్షునిగా కే. నరసింహులు,అధ్యక్షునిగా కే. లింగన్న ఉపాధ్యక్షులుగా కే రాజశేఖర్ సురేష్ కార్యదర్శిగా నరేంద్ర సహాయ కార్యదర్శిలుగా గోవిందు, సోషల్ మీడియా ఇన్చార్జ్ గావినోద్ కమిటీ సభ్యులుగా శేఖర్, కే వీరన్న కె.విరాంజనేయులు కే వీరేష్, కే వీరాంజనేయులు, కే నర్సింలు,కే భీమన్న, కే గోవిందు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ రాబోయే రోజుల్లో గద్వాల గడ్డను కుటుంబ పాలన నుండి విముక్తి చేసి పేదల తరఫున అట్టడుగు వర్గాల తరఫున బహుజన జెండా ఎగరేయాలని అన్నారు

ప్రయివేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ ఆగేదెప్పుడు :ఎన్ఎస్‌యూఐ

జోగులాంబ గద్వాల : ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యతో ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యాపారం చేస్తున్నాయని .లక్షలు ,వేల ఫీజులు వసూలు చేస్తూ ప్రయివేట్ విద్యాసంస్థలు చదువుల దందా చేస్తున్నాయి అని అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి సిరాజుద్దీన్ కు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్గిర్యాదు చేశారు.యూనిఫామ్, బుక్స్ అని కల్చరల్ ఆక్టివిటీస్ అనే పేరుతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తల్లితండ్రులను ముక్కు పిండి వసూలు చేస్తున్న విద్యా శాఖ అధికారులు మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. అధిక ఫీజుల విషయం లో ఏటా ప్రభుత్వం హెచ్చరిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు.పాఠశాలలో విద్యాశాఖ అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా కేంద్రం లో కొన్ని పాఠశాలలో లక్షల ఫీజులు వసూలు చేస్తూ డిగ్రీ పూర్తి చేసిన వారితో చదువు చెప్పిస్తూ విద్యార్థుల చదువులతో చెలగాటం ఆడుతున్నారు .ప్రయివేట్ విద్యా దోపిడీ అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పట్టించుకునే వారు లేరు. వెంటనే ప్రయివేట్ పాఠశాలలపై చర్య తీసుకోకపోతే తొందర్లోనే పెద్దఎత్తున ఉద్యమిస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్ది నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలివ్వాలి : కేవీపీఎస్



నవ తెలంగాణ -కందనూలు

గుడిసెలు వేసుకున్న లబ్ధిదారులందరికీ కరెంటు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులందరికీ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద 3 లక్షల నుండి 5 లక్షల పెంచాలని ప్రధానమంత్రి ఆవాజ్ పథకం కింద ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యుత్ కార్యాలయం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో గగ్గలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆమ్లెట్ విలేజి చందాయిపల్లి గ్రామ గుడిసెలకు 1997 ప్రభుత్వము ఏర్పాటు చేయడం జరిగింది. లబ్దిదారులతో జిల్లా కరెంటు ఆఫీస్ ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ 1997లో 44 మందికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. కొంతమంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు కరెంటు లేక తాగునీటి వసతి లేక రోడ్డు వసతి సరిగా లేక పట్టాలు ఇచ్చిన లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. . గోపాల్ రెడ్డి ..నాయకులు చింత శివకుమార్ ,విష్ణుమూర్తి ,వెంకటస్వామి, నిరంజన్, భారతి, కృష్ణవేణి, బాలమణి ,బొజిత బంగారమ్మ ,నాగమ్మ, శాంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి: బలరాం

నవతెలంగాణ నారాయణపేట టౌన్

రాష్ట్రంలో రోజుకో మండలం ప్రకటిస్తున్నప్పటికీ కోటకొండ గ్రామమును మండలంగా ప్రకటించకపోవడం అన్యాయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజుకో మండలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నారు, కాని అన్నీ అర్హతలు కలిగిన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 52 రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వము, స్థానిక ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి పట్టించుకోకపోవడంలో దారుణం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రామ్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర నేత కెంచె శ్రీనివాసులు,మండల సాధన సమితి కో కన్వీనర్ లు బాయికాడి యాదగిరి, ఎం. బాలప్ప అధ్వర్యంలో 53వ రోజు దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కోటకొండ చుట్టూ దాదాపు 15 గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం కోటకొండ గ్రామానికి వచ్చి పోతుంటారని ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వ పరిపాలన సౌలభ్యం కోసం కోటకొండ గ్రామాన్ని మండలం గా ప్రకటించడం తప్పనిసరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, ప్రజాపంథా నాయకులు గుండెగొరి వెంకట్రాములు, హాజీమలంగ్, ప్రతాప్ బీజేవైఎం నాయకులు రామకృష్ణ,కోటకొండ మాజీ సర్పంచ్ సత్యప్ప ఉన్నారు. .



ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4పరీక్షలు

జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం ఉదయం జరిగిన గ్రూప్-4 మొదటి సెషన్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని నవోదయ, జ్ఞాన ప్రభకళాశాల , ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు శాతం గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను గమనించి ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో జరిగే పేపర్-2 పరీక్షను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించడం జరగాలని, టీ ఎస్ పీ ఎస్ సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు లకు కలెక్టర్ సూచించారు. గ్రూప్-4 పేపర్-1 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ తెలిపారు. మొదటి సెషన్లో 14,920 మంది అభ్యర్థులలో 12,580 మంది హాజరు కాగా 2340 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. దీంతో 84.32శాతం అభ్యార్థులు హాజరయ్యారని తెలిపారు.



నారాయణపేట టౌన్ : జిల్లా వ్యాప్తంగా గ్రూపు-4 పరీక్ష కు 28 పరీక్ష కేంద్రాలలో ఉదయం సెషన్ లో మొత్తం 7325 అభ్యర్థులకు గాను 6,356 అభ్యర్థులు హాజరయ్యారు.969 అభ్యర్థులు గైర్హాజరయ్యారు.మధ్యాహ్నం సెషన్ కు 7325 గాను, 6350 మంది అభ్యర్థులు హాజర య్యారు.975 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం పరీక్షకు హాజరై మధ్యనానికి 06గురు అభ్యర్థులు పరీక్షకు హాజరు కా లేదు. ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలోనీ గ్రౌండ్ హైస్కూల్ ,రవితేజ, చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ కళాశాల పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తును పర్యవేక్షిస్తూ పరీక్ష సరళి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గ్రూప్ 4 ప్రిలిమినరీ వ్రాత పరీక్ష మొత్తం 28 పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా శనివారం జరిగిన గ్రూప్-4 పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తనిఖీ చేశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన లిటిల్ స్టర్ హైస్కూకూల్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ సాయి హైస్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల, కాకతీయ హై స్కూల్ కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్నపత్రాలను తెరిచారా? లేదా? అన్నది నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోని గదులను సందర్శిస్తూ, అభ్యర్థులకు అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ముఖ్య పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్నం రెండవ సెషన్ లో జరిగే పేపర్-2 పరీక్షను కూడా ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. గ్రూప్-4 పేపర్-1 పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.

జోగులాంబ గద్వాల : జిల్లా వ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాలలో గ్రూప్ -4 పరీక్షలు జరుగు తున్నందున జిల్లా ఎస్పీ కె. సృజన జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రం ను సందర్శించి పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించారు. అనంతరము పరీక్షా జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రం కు సంబందించిన వివరాలను అక్కడి అధికారులు ఎస్పీకి వివరించారు.

నారాయణపేట టౌన్ : టిఎస్పీఎస్సీ గ్రూప్ 4పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల దగ్గర బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది. జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలో వివిధ విద్యా కేంద్రాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఎస్పి తో పాటు అడిషనల్ ఎస్పీ నాగేం ద్రుడు, డిఎస్పి కే. సత్యనారాయణ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఉండవల్లి : గ్రూప్ 4 పరీక్షలు ప్రభుత్వ నిబంధనల మేరకు అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. శనివారం నాడు అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి పాఠశాల యందు ప్రయాగ స్కూల్ యందు గ్రూప్ ఫోర్త్ పరీక్షలు అధికారులు నిర్వహి ంచారు. అధికారులు తనిఖీలు నిర్వ హిం చారు సుమారు 600 మంది విద్యార్థులు. పరీక్షలో పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలంపాడు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన ఆ హత్ సే హత్ జోడో యాత్ర చూసి, రేవంత్ రెడ్డి అభిమానంతో మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి పనితీరును చూసి, అందరికీ గౌరవించి గుణమున్న వ్యక్తి తో పని చేయాలి అనే తత్వం తో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఆశయంతో ర్యాలంపాడు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. . అలాగే ముందు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల పరంపర జరుగుతుంది. ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామానికి చెందిన తిరుమలరెడ్డి, వెంకటన్న, డబ్బా నాగేష్, రాముడు, చిట్టిబాబు, దుబ్బన్న, చిన్న తాయన్న, కావలి వీరేష్, శ్రీను, ఏదన్నా, తిమ్మప్ప, రాములు, కాసిం, సర్వేశ్, పవన్ మరియు ర్యాలంపాడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ గారు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ మరియు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, గద్వాల్ మండల అధ్యక్షులు రఘు నాయుడు, జిల్లా కాంగ్రెస్ ఎక్జిక్యూటివ్ మెంబర్ .గోపాల్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధ్యాన్నత

ఊట్కూర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామాల అభివృద్ధికి ప్రాధ్యాన్నత వస్తున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని అవుసలోపల్లి గ్రామంలో కొల్లంపల్లి అవుసలోపల్లి గ్రామలమధ్య ఉన్న రహదారి మధ్యన ప్రధాన కల్వర్టు నిర్మణానికి మండల బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. గత కొన్ని రోజులుగా పెద్ద వాగు ప్రవహించటం మూలంగా వర్షాకాలంలో ధన్వాడకి చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు,గ్రామానికి వచ్చే ఉపాధ్యాయులకు పొలాలకు వెళ్ళే రైతులకు చాలా ఇబ్బందిగా ఉండేది. వీటిని ఎమ్మెల్యే స్పందించి వీటిని నివారణ కోసం కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి అశోక్ గౌడ్,ఎంపిపి ఎల్కోటి లక్ష్మి,ఎంపిటిసి భీమమ్మ, సర్పంచ్ హనుమంతు బిఆర్ఎస్ ,మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, సాయిలు గౌడ్,వార్డ్ మెంబర్స్ తిమ్మయ్య, లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



759 మంది గిరిజనులకు ఎమ్మెల్యే పట్టాలందజేత

కొల్లాపూర్ : గిరిజనుల ,ఆదివాసిల దశాబ్దాల కళ నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పోడు భూముల పట్టాలి ఇచ్చేందుకు కొల్లాపూర్ కు వచ్చిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి గిరిజన మహిళలు గిరిజనులు శాలువాలు పూల మాలలు వేస్తూ బీరం హర్షవర్ధన్ రెడ్డి నినాదాలతో స్వాగతం పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ కు ఎమ్మెల్యే పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. ర్యాలీతో పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గనికి చెందిన 1763 ఎకరాలకు 759 కుటుంబాలకు పోడు భూమి పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనులకు ఎలాంటి భయం లేదు , పోడు గోడుకు వీడ్కోలు. మీ వద్దకు ఏ అధికారి కూడా రాడని, రాష్ట్ర మొత్తం నాలుగు లక్షల ఎకరాలకు పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో హనుమాన్ నాయక్ తాసిల్దార్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగిల్ విండో చైర్మన్లు పట్టణ ప్రజా నాయకులు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

4న సర్వ సాధారణ సభ్య సమావేశం

ఊట్కూర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 4న మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు మండల సాదరణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాలప్ప శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమగ్ర శిక్ష , ఎంఆర్సిలలో కాంట్రాక్టు పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

నవంబర్ 2019లో వెలువడిన నోటిఫికేషన్ ఆధారంగా చూపిన ఖాళీలకు, ఆన్లైన్ పరీక్ష వ్రాసి, అర్హత సాధించిన అభ్యర్థులకు సమగ్ర శిక్ష మరియు ఎంఆర్సి లలో గల వివిధ పోస్టులకు, పూర్తి కాంట్రాక్టు పద్ధతిలో నియామకం జరపడానికి, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమగ్ర శిక్షలో గల 7 ఖాళీ ఐఈ ఆర్ పి లకు గల ఖాళీలకు 2019 నవంబర్ లో నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ లో ఆన్లైన్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ నియామకం కలెక్టర్ అధ్యక్షతన, డీఈవో మరియు కలెక్టర్ చే నామినేట్ చేయబడిన జిల్లా అధికారులతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ చేపడుతుందన్నారు. పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

పెన్షన్ కోసం 9 సంవత్సరాలుగా పోరాటం

- నేటికీ అందని పెన్షన్. పట్టించుకోని అధికారులు.

మరికల్ : మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు దాదాపు 35 సంవత్సరాలు ఉంటాయి. ఈమె గత 8 సంవత్సరాలుగా పెన్షన్ కోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, నారాయణపేట జిల్లా కలెక్టర్, మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయం చివరకు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన నేటికీ పెన్షన్ రాలేని దుస్థితి ఏర్పడిందని ఆ మహిళ స్థానిక విలేకరులతో ఆవేదన వ్యక్తం చేసింది. ఎన్నికల సమయంలో నాయకులు మాకు ఓటు వేయండి అంటూ ఇంటికి వచ్చి అడుగుతారే తప్ప నీకు పెన్షన్ ఏ విధంగా వస్తలేదు ఎందుకు రావడం లేదు అంటూ ఒక్కరు కూడా గత పది సంవత్సరాల నుండి నేటి వరకు అడిగిన పాపాన పోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈమెకు ఇద్దరు సంతానం. పలు పనులకు పిల్లలే చేయవలసిన పరిస్థితి దాపరించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తమ పిల్లలకు 12 సంవత్సరాల మధ్య వయసు ఉంటుందని అట్టి పిల్లలకు తన జీవనం కొనసాగించేందుకు కూలి పనులకు పంపుతున్నట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ప్రజా ప్రతినిధులు కేవలం పేరుకు మాత్రమేనని అధికారులు కూడా ఇలా వచ్చి అలా వెళ్తారే కానీ ఏ ఒక్కరోజు కూడా తన కష్టాన్ని గుర్తించి పెన్షన్ను మంజూరు చేసిన దాఖలాలు లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. వచ్చే నెలలో తమకు పెన్షన్ రాకపోతే నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బాధితురాలు లక్ష్మి తెలిపారు.

బీసీ బాలికల వసతి గృహం తనిఖీ

నారాయణపేట టౌన్ : బిసి బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా బిసి అభివృద్ధి అధికారి డి.కృష్ణమాచారి శనివారం అకస్మిక తనిఖీ చేశారు. అనంతరము విద్యార్థి నులతో మాట్లాడుతూ వసతి గృహం లో వ్యక్తిగత పరిశు భ్రత పాటిస్తూ, క్రమశిక్షణగా ఉండాలని, కాలాన్ని వృధా చేయకుండా మాంచిగా చదువు కోవాలని సూచించారు. ప్రతి రోజు నిరంతరం విద్యార్థినులకు అందు బాటులో ఉంటూ, ప్రేమతో మెలుగుతూ ఆహారం,ఆరోగ్య విషయములో తగు జాగ్రత వహించాలని వసతి గృహ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమములో వార్డెన్ మంజుల, సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ డాక్టర్ కు ఘనంగా సన్మానం

ఊట్కూర్ : జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల పరిషత్ పాఠశాల లో శనివారం పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ మక్బూల్ పాషా కు ఘనంగా సన్మానం చేశారు అనంతరం డాక్టర్ మక్బుల్ పాషా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మండల పరిషత్ పాఠశాల తెలుగు మీడియం ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదిలో ఆరోగ్య సూత్రా లను సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ జగదీష్ కలీం ఉపాధ్యాయ బృందం జగన్నాథరావు రాయల్ హ న్న నరసింహ భాస్కర్ కృష్ణమ్మ సమంత లక్ష్మణ్ సమీ సబియా నాయబ్ ఫాతిమా ఆనంద్ పృథ్వీరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

పాఠ్యపుస్తకాలు పంపిణీ

కృష్ణ : ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యతోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్నం భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎం వెంకటయ్య తెలిపారు. మండల కేంద్రం ఎమ్మార్సీ భవనంలో శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు జాలిపోనిక్స్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ పాఠ్యపుస్తకాలు ఒకటి రెండో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పైన మంచి బోధన అంశాలు ఉంటాయని మరియు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్చాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల క్లస్టర్ హెచ్ఎం నిజాముద్దీన్, వినోద్ కుమార్, సిఆర్పిలు అమీన్ రెడ్డి, రమేష్, ఉన్నారు.